క్లుప్తంగా

మెప్మా ఆర్పీల అరెస్టు



ఆర్మూర్‌టౌన్: చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళుతున్న మెప్మా ఆర్పీలను శుక్రవారం మామిడిపల్లి వద్ద పోలీసులు ఆరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా మెప్మా ఆర్పీ యూనియన్ అధ్యక్షురాలు అరుణ మాట్లాడుతూ.. ఆర్పీలకు నెలకు రూ. 20వేలు వేతనం ఇవ్వాలని, పీఆర్సీలో భాగం చేయాలన్నారు. గత 9నెలల నుంచి జీతాలు రావడం లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైన తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. మెప్మా కార్యదర్శి కమల, కోశాధికారి మహిపాల్, సహాయ కార్యాదర్శి అన్నపూర్ణ, ఉపాధ్యక్షురాలు కల్పన ఉన్నారు.

ఆర్మూర్ నుంచి అరుణాచలానికి బస్సు



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ ఆర్టీసీ డిపో నుంచి అరుణాచలాని బస్సు సర్వీస్‌ను శుక్రవారం డిపో మేనేజర్ రవికుమార్ ప్రారంభించారు. భక్తుల సౌకర్యార్థం కోసం డిపో నుంచి రెండో బస్ ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఎస్టీఐ పారు, ఎంఎఫ్ గంగాకిషన్, దర్శింగ్‌నాయక్, చక్రవర్తి పాల్గొన్నారు.

రూ.4వేల జీవనభృతి ఇవ్వాలి




వర్ని: బీడీ కార్మికులకు రూ.4వేల జీవనభృతి చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్‌చేశారు. ఈమేరకు వారు శుక్రవారం వర్ని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీడీ కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ సాయిలుకు వినతిపత్రాన్ని అందజేశారు. బీడీ పరిశ్రమలో పనిచేసే కార్మికులకు ఎలాంటి ఆంక్షలు, నిబంధనలు లేకుండా జీవనభృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. లేదంటే అసెంబ్లీ ముట్టడి నిర్వహిస్తామన్నారు. నాయకులు మల్లేష్, బీడీ కార్మికులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి



వర్ని: ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని బోధన్ ఆర్టీవో శ్రీనివాస్ సూచించారు. చందూర్‌లో శుక్రవారం ఆయన వాహనదారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ట్రాక్టర్ యజమానులు ట్రాక్టర్లను రోడ్డుపై కేజ్‌వీల్స్‌తో నడిపిస్తే జరిమానా విధించి, చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి వాహనదారుడు వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని, ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని సూచించారు.

కరపత్రాల ఆవిష్కరణ



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్‌లో శుక్రవారం యూఎస్ఎఫ్ఐ మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఎంఈవో రాజ గంగారాం ఆవిష్కరించారు. విజయవాడలో ఈ నెల 14, 15వ తేదీల్లో మహాసభలను నిర్వహిస్తున్నట్లు యూఎస్ఎఫ్ఐ నాయకులు నాగరాజు వెల్లడించారు. కార్యక్రమంలో నాయకులు జోహార్‌సింగ్, అభిషేక్, స్వామి, శ్రీను, వంశి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

షీ టీంకు సమాచారమివ్వాలి

బాల్కొండ: ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే బాలికలు వెంటనే షీటీంకు సమాచారమివ్వాలని షీ టీం సబ్ డివిజన్ కానిస్టేబుళ్లు విష్ణుష్, సుమతి అన్నారు. మండలంలోని కిసాన్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థినులకు వారు అవగాహ న కల్పించారు. ఎవరైనా వేధింపులకు పాల్పడితే వెంటనే షీటీం నంబరు 8712659795కు కాల్‌చేయాలన్నారు. లేదంటే డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. హెచ్ఎం రాజేంద్రకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిధుల మంజూరుకే పరిమితం!

- పోచంపాడ్, సోన్‌పేట్, నడిమితండా జీపీ భవనాల కోసం నిధులిచ్చిన ప్రభుత్వం
- శంకుస్థాపనలు చేసి రెండేళ్లు
- ఇప్పటికీ ప్రారంభం కాని పనులు



నడిమితండాలో జీపీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన శిలాఫలకం



అంగన్‌వాడీ కేంద్రంలో కొనసాగుతున్న నడిమితండా జీపీ కార్యాలయం

బాల్కొండ: నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీల్లో జీపీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరై ఏళ్లు గడుస్తున్నా పనులు మాత్రం ప్రారంభం కావడం లేదు. దీంతో పలు గ్రామాల్లో జీపీ కార్యాలయాలు అద్దె భవనాల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో కొనసాగుతున్నాయి. మెండోరా మండలంలోని నడిమితండా, పోచంపాడ్, సోన్‌పేట్ గ్రామాలకు జీపీ భవనాల కోసం 2023లో అప్పటి ప్రభుత్వం రూ.20లక్షల చొప్పును నిధులను మంజూరు చేసింది. అదే నెలలో శంకుస్థాపనలు కూడా చేశారు. కానీ ఇప్పటికీ పనులు ప్రారంభంకాకపోవడంతో ప్రజలు, ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నడిమితండాలో జీపీ కార్యాలయ నిర్వహణకు భవనం లేకపోవడంతో అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్నారు. గతంలో సోన్‌పేట్ గ్రామ పంచాయతీకి పోచంపాడ్ గ్రామం ఆవ్లేట్ గ్రామంగా ఉండేది. దీంతో పోచంపాడ్‌లో గల ఇరిగేషన్‌కు సంబందించిన భవనంలోనే సోన్‌పేట్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని నిర్వహించారు. కొత్త జీపీల ఏర్పాటులో పోచంపాడ్ ప్రత్యేక జీపీగా ఏర్పడింది. దీంతో సోన్‌పేట్ గ్రామ పంచాయతీ కార్యాలయం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి మార్చారు. ఇరిగేషన్ భవనంలో పోచంపాడ్ జీపీ కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. ఇక్కడ కూడ వెంటనే భవన నిర్మాణం చేపట్టవలిసిన అవసరం ఉంది. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి పనులు వెంటనే ప్రారంభించి, జీపీ భవనాలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

త్వరలోనే ప్రారంభిస్తాం..

మెండోరా మండల పరిధిలోని మూడు గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరయ్యాయి. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు కావడంతో కొంత ఆలస్యమైంది. త్వరలోనే పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నాం.

– షరీఫ్, పంచాయతీ రాజ్ ఏఈఈ, బాల్కొండ

ఎండీఎం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

వర్ని: మధ్యాహ్న భోజన(ఎండీఎం) కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. చందూర్ ఎంఈవో కార్యాలయంలో శుక్రవారం వారు ఎండీఎం కార్మికులతో కలిసి అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్మికులకు రూ.10వేల వేతనం ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం ఈనెల 16న మధ్యాహ్న భోజనాన్ని బంద్ చేసి ధర్నా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నన్నేసాబ్, కార్మికులు మన్నాన్, జరీనా, జాకియ పాల్గొన్నారు.

పెర్కిట్(ఆర్మూర్): మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంఈవో రాజ గంగారాంకు వినతిపత్రం అందజేశారు. నాయకులు వెంకటేష్, సుజాత, నర్సుబాయి, శంకర్, దేవమని, స్వరూప, భూలక్ష్మి, సత్యమ్మ, పద్మ, భవిత, జయ పాల్గొన్నారు.



చందూర్‌లో అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న ఎండీఎం కార్మికులు

పొగాకు బట్టీలు గ్రామానికి దూరంగా ఉండాలి



రెంజల్(బోధన్): పొగాకు బట్టీలను గ్రామానికి దూరంగా ఏర్పాటు చేసుకోవాలని తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ రైతులకు సూచించారు. పొగాకు బట్టీలను గ్రామానికి ఆనుకుని ఏర్పాటు చేయడం వల్ల కాలుష్యంతో ప్రజలు రోగాలకు గురవుతున్నట్లు ఇటీవల కొందరు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈమేరకు మండలంలోని కందకుర్తిలో శుక్రవారం ఆయన పొగాకు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ.. కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలను రైతులు పాటించాలని సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ అధికారులతో చర్చించి గ్రామానికి కిలోమీటరు దూరంలో బట్టీలను ఏర్పాటు చేసుకోవాలని రైతులకు వివరించారు.

ఎరువులు, విత్తనాలు ఒకేసారి వేసుకోవచ్చు

మోర్తాడ్: సీడ్ కమ్ ఫెర్టిడ్రిల్‌తో వరి సాగులో కొత్త విధానం అనుసరిస్తే ఎంతో ప్రయోజనం అని డాక్టర్ రెడ్డిస్ ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. మండలంలోని తిమ్మాపూర్‌లో రైతులకు నూతన విధానంపై వారు శుక్రవారం అవగాహన కల్పించారు. ఫౌండేషన్ ప్రతినిధులు చింత శ్రీనివాస్, సనూత్న, సహకార సంఘం చైర్మన్ గడ్డం అశోక్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గడ్డం చిన్నారెడ్డి, రైతు మిత్రలు పిడుగు రాజేంధర్, ఏలేటి గంగారెడ్డి, గడ్డం మోహన్, రొక్కం మురళి, పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

■ దత్త జయంతి ఉత్సవాలు ప్రారంభం



నందిపేట్(ఆర్మూర్): మండలంలోని కౌల్‌పూర్ గ్రామంలో భూమయేగేశ్వర ఆశ్రమంలో శుక్రవారం దత్త జయంతి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆశ్రమ వ్యవస్థాపకుడు చింత రమేష్ ఆధ్వర్యంలో కలశ పూజ, ఛండీ యాగం నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

■ ధ్యాన మహాయాగంలో పాల్గొనాలి



నందిపేట్(ఆర్మూర్): ప్రపంచ శాంతి కోసం నిర్వహించే పత్రిజీ ధ్యాన మహాయాగంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కేదారీశ్వర ఆశ్రమ వ్యవస్థాపకుడు మంగిరాములు పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా అన్మాస్ గ్రామంలో ఈనెల 21నుంచి 31వరకు నిర్వహించే ధ్యాన మహాయాగానికి సంబంధించిన చైతన్య జ్యోతి రథయాత్ర శుక్రవారం కేదారీశ్వర ఆశ్రమానికి చేరుకుంది. ఈసందర్భంగా మంగిరాములు జ్యోతిని అందుకుని స్వాగతం పలికారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. సాయికృష్ణరెడ్డి, శ్రీకాంత్, శివ, మురళి, పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

■ హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేయాలి



మోర్తాడ్/వేల్పూర్: హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సాధుపరిషత్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణానంద స్వామి అన్నారు. సనాతన ధర్మంతోనే జాతి మొత్తం బాగుపడుతుందన్నారు. వేల్పూర్ మండలం రామన్నపేట్‌లో సంతోషిమాత ఆలయ వార్షికోత్సవం శుక్రవారం నిర్వహించారు. వేడుకల్లో ఆయన పాల్గొని ధార్మిక ప్రసంగం చేశారు. ప్రపంచం మొత్తంలోనే హిందూ మతం ఎంతో గొప్పదని అన్నారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా భక్తులు తరలివచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. సాధువుల ప్రసంగాలను భక్తులు విని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ వ్యవస్థాపకురాలు రామోజి గంగామణి, తదితరులు పాల్గొన్నారు.

■ వైభవంగా పల్లకీసేవ



కమ్మర్‌పల్లి: మండలంలోని బషీరాబాద్ గ్రామంలో మల్లికార్జునస్వామి జాతరలో భాగంగా శుక్రవారం స్వామివారి పల్లకీసేవ వైభవంగా నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకగా స్వామివారిని భక్తులు పల్లకీలో ఊరేగించారు. వీడీసీ ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

■ సంతమల్లన్న జాతర ప్రారంభం

వేల్పూర్: మండలంలోని అంక్సాపూర్ సంతమల్లన్న జాతర శుక్రవారం ప్రారంభమయింది. ఈసందర్భంగా స్వామివారిని పల్లకీలో గోదావరి స్నానానికి వీడీసీ ఆధ్వర్యంలో తీసుకెళ్లారు. అనంతరం గ్రామంలో, దత్తాశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేడు పవిత్ర గోదావరి స్నానం తర్వాత గ్రామానికి చేరుకుంటారు.



ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాలి



బోధన్‌లో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు



చందూర్‌లో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

బోధన్‌టౌన్(బోధన్): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో శుక్రవారం నియోజకవర్గస్థాయి నాయకులతో 6గ్యారంటీలు 66 మోసాలపై పార్టీ శ్రేణులు నల్లబ్యాడ్జీలు ధరించి, నిరసన తెలిపారు. ఈసందర్భంగా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా హామీలు అమలు చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. ప్రజ లకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా విజయోత్సవాలు జరుపుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వెంటనే కాంగ్రెస్ హామీలను అమలు చే యాలన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాష్ రెడ్డి, మోహన్‌రెడ్డి, అడ్లూరి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

వర్ని: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు షరతులు లేకుండా రైతు రుణమాఫీ పూర్తి చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శుక్రవారం చందూరు తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం రైతు భరోసా కింద ఎకరానికి రూ.7500 చెల్లించాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పేర్కొన్నారు. మండల అధ్యక్షుడు విఠల్, అర్కల సాయిరెడ్డి, నరేడ్ల నర్సింలు, శంకర్‌రెడ్డి, సాహిత్‌రెడ్డి, యోగేష్‌గౌడ్, కృష్ణ, శంకర్, శ్రీను పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని పెట్టాలి



చందూర్ ఉన్నత పాఠశాలలో భోజనాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ అంకిత్

వర్ని: పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనాన్ని పెట్టాలని అదనపు కలెక్టర్ అంకిత్ మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు, ఉపాధ్యాయులకు సూచించారు. చందూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో శుక్రవారం ఆయన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం అంకిత్ మాట్లాడుతూ.. నాణ్యత లోపించిన భోజనం విద్యార్థులకు పెడితే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమన్నారు. ప్రతి పాఠశాలలో ఏజెన్సీ నిర్వాహకులు వండిన భోజనాన్ని మొదట ఉపాధ్యాయులు తిన్న తర్వాతనే విద్యార్థులకు పెట్టాలని సూచించారు. పాఠశాలల్లో పరిసరాలను, వంటగదులను, స్టోర్ రూంలను శుభ్రంగా ఉంచాలని, స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని సూచించారు. సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తానన్నారు. అనంతరం బీజేపీ నాయకులు అదనపు కలెక్టర్‌ను కలిశారు. చందూరులో గతంలో నిరుపేదలకు ఇచ్చిన స్థలాలకు సంబంధించి పట్టాలను వెంటనే అందజేయాలని వారు అదనపు కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.

సమాచారం..

■ నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నందిపేట్(ఆర్మూర్): విద్యుత్ ఉపకేంద్రాలలో మరమ్మతుల కారణంగా నందిపేట, మాక్లూర్ మండలాల్లో శనివారం కరెంట్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఏడీఈ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా మండలాల్లో నేడు మధ్యాహ్నం 3గం.ల నుంచి సాయంత్రం 7గం.ల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు.

రుద్రూర్ మండలంలో..

రుద్రూర్: మండలంలోని అక్బర్‌నగర్ విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా నేడు కరెంట్ సరఫరాలో అంతరాయం ఉండనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరాఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

బోధన్ మండలంలో..

బోధన్ రూరల్: విద్యుత్ మరమ్మతుల కారణంగా బోధన్, పెంటకూర్దు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో నేడు కరెంట్ సరఫరాలో అంతరాయం ఉండనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈలు కృష్ణ, కల్యాణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం 3గం.ల నుంచి 5గం.ల వరకు కరెంట్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు.

ఎడపల్లి మండలంలో..

ఎడపల్లి(బోధన్): విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం రెంజల్ మండలంలోని గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఎడపల్లి మండల విద్యుత్ సబ్ డివిజన్ అధికారి ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. బోధన్ రూరల్ పరిధిలో గల చిన్నమావంది పెగడపల్లి ఊటపల్లి, రెంజల్ మండలలోని రెంజల్, నీల, ఎడపల్లి మండల కేంద్రంలలో శనివారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు.

■ దరఖాస్తుల ఆహ్వానం

నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో వృక్షశాస్త్రం అధ్యాపకుడి పోస్టు భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఫిరోజ్ హైదర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎస్సీ వృక్షశాస్త్రం చదివి, బీఈడీ అర్హత కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 16లోపు మోడల్ పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

సంక్షిప్తం

సమస్యలను పరిష్కరించాలి

ఆర్మూర్: మున్సిపల్ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని శ్రీమాన్ కొట్టూర్ ఆశోక్ శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రాజుకు వినతిపత్రం అందజేశాడు. అధికారులు వెంటనే స్పందించి, సమస్యలను తీర్చాలన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ (బాలుర) విద్యార్థి రుత్విక్ రాష్ట్రస్థాయి సీనియర్ బేస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం లక్ష్మీనర్సయ్య తెలిపారు. ఈసందర్భంగా శుక్రవారం విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు.

ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్‌లో ప్రతిభ

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని మహిళా గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థినులు తెయూ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్ పోటీల్లో ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ చంద్రిక తెలిపారు. విద్యార్థినులు అంజలి అథ్లెటిక్స్, లాంగ్‌జంప్‌లో ద్వితీయ స్థానంలో గెలుపొందారన్నారు. వాలీబాల్‌లో నిహారిక టీం కెప్టెన్‌గా వ్యవహరించి రన్నర్‌గా నిలిచి బహుమతులతో పాటు, సర్టిఫికెట్లు, మెడల్స్ అందుకున్నారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులను పీడీ అంజలి, అధ్యాపకులు అభినందించారు.

పేరెంట్స్ మీటింగ్



వర్ని: వర్ని జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపల్ కల్పనా కుమారి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. విద్యార్థులు చేసే ప్రతి కదలికను కళాశాలలో ఉపాధ్యాయులు, ఇంటివద్ద తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అధ్యాపకులు నారాయణ, మంగమ్మ, వినోద్, వహీముద్దీన్ ,విష్ణువర్ధన్, సతీష్, లలితాదేవి,అశ్విని, రామకృష్ణ పాల్గొన్నారు.

వర్ని ఏబీవీపీ అధ్యక్షుడిగా వినోద్

వర్ని: వర్ని మండల ఏబీవీపీ అధ్యక్షుడిగా పైసా వినోద్ కుమార్ ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన బైఠక్‌లో వినోద్‌ను ఎన్నుకున్నట్లు ఇందూరు విభాగ్ కన్వీనర్ ఖైరి శశిధర్ వెల్లడించారు. నగర కార్యదర్శి దర్శనం ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు పత్రాల అందజేత



ఆర్మూర్: పట్టణంలో నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదు పత్రాలను శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్ అందజేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్‌కులాచారి, రాష్ట్ర ప్రధానకార్యదర్శి కాసం వేంకటేశ్వర్లు, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణలకు సభ్యత్వ నమోదు పత్రాలను అందజేశారు.

అభ్యుదయ రైతుకు సత్కారం

రుద్రూర్: సాలురా మండలం కొప్పర్తి క్యాంపునకు చెందిన అభ్యుదయ రైతు వెంకటేశ్వర రావును శుక్రవారం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సత్కరించారు. జగిత్యాలలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం వారోత్సవాల సందర్భంగా ఉత్తర తెలంగాణ మండలంలోని అన్ని జిల్లాల రైతులను సన్మానించారు. కేంద్రం కోఆర్డినేటర్ అంజయ్య, శాస్త్రవేత్తలు శ్వేత, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

లిల్లిపుట్ పాఠశాలలో ఫ్రూట్స్‌డే

పెర్కిట్(ఆర్మూర్): మామిడిపల్లిలోని లిల్లిపుట్ పాఠశాలలో శుక్రవారం ఫ్రూట్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఇంటి నుంచి రకరకాల పండ్లను తీసుకువచ్చారు. అలాగే టీఎల్ఎం చార్ట్‌లను ప్రదర్శించారు. పండ్ల వేషధారణలతో అలరించారు. కరస్పాండెంట్ లిల్లిపుట్ రామకృష్ణ, ప్రిన్సిపల్ దాసు పాల్గొన్నారు.

మండలస్థాయి బయోసైన్స్ ప్రతిభ పరీక్ష

రెంజల్: రెంజల్ మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ బయోసైన్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో మండలస్థాయి ప్రతిభా పరీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా పరీక్ష పత్రాలను ఎంఈవో ఆంజనేయులు విడుదల చేశారు. టీబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శేఖర్, పీఆర్టీయు మండల అధ్యక్ష్య, ప్రధాన కార్యదర్శులు సోమలింగంగౌడ్, కిషోర్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేల్పూర్‌లో..



వేల్పూర్: వేల్పూర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలంగాణ బయోసైన్స్ ఫోరం ఆధ్వర్యంలో మండలస్థాయి బయోసైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. మండలంలోని ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు పరీక్ష రాశారు. ప్రతిభ చూపిన విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలలో పాల్గొంటారని నిర్వాహకులు వెల్లడించారు. బయోసైన్స్ ఫోరం సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన నాయకులు

బోధన్ రూరల్: హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ కవితను శుక్రవారం బోధన్ మండల బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలోని సమస్యలు, పార్టీ గురించి చర్చించారు. మండల అధ్యక్షుడు సంజీవ్, నాయకులు శ్రీను, దేవా, షాకీర్ పటేల్, రాములు, రవి తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	మిస్‌యూ (తెలుగు) - 10.45 పని (తెలుగు) -1.35 మిస్‌యూ - 4.40 7.30 10.20
స్క్రీన్-2 –	పుష్ప-2 (తెలుగు) - 10.15 2.20 6.25 10.30
స్క్రీన్-3 –	పుష్ప-2 (తెలుగు) -12.20 4.25 8.30
స్క్రీన్-4 –	పుష్ప-2 (తెలుగు) -1.20 5.25 9.30

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	పుష్ప - 2 (తెలుగు) - 1.30,7.00
స్క్రీన్-2	మిస్‌యూ (తెలుగు) - 10.40 , 1.20,7.50,10.30
స్క్రీన్-3	పుష్ప -2(తెలుగు)-11.0,4.30,10.00

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-10.00,2.05, 6.10,10.15
స్క్రీన్-2	ఫియర్(తెలుగు)-11.45 మిస్‌యూ(తెలుగు)-2.20 పుష్ప-2 (తెలుగు)-5.10 9.15
స్క్రీన్-3	ప్రణయ గోదారి(తెలుగు)-11.10 పుష్ప-2(హిందీ)- 2.20 6.25 10.30
స్క్రీన్ -4	పుష్ప-2(హిందీ)-10.00 పని(తెలుగు) -2.05 మిస్‌యూ-5.10 10.35 ఫియర్(తెలుగు)- 10.35
లలితామహల్	మిస్‌యూ (తెలుగు)
దేవి	పని(తెలుగు)
నటరాజ్	పుష్ప-2 (హిందీ)
విజయ్	పుష్ప-2 (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)		
		డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,800	వెండి(కిలో)	95,200
22 క్యారెట్స్	72,705		

– నిజామాబాద్ బిజినెస్